614) శ్రీ

ప॥ ఓహో నిలిచిన దొకటిదియే । శ్రీహరిసాకార చింతనము ॥

చ॥ పంచమ వేదపు పద్మాక్షు నామము । అంచె బాపహార మౌషధము ।
పంచల బీతాంబరుశరణాగతి । ముంచినయజ్ఞానమునకు దీపము ॥

చ॥ విందులకుడుపులు విష్ణుకీర్తనము । చందలువైకుంఠ సంబళము ।
పొందుగ నచ్యుతుబూజించుపూజలు । కిందట గొనకెక్కెడినిచ్చెనలు ॥

చ॥ కట్టినముడుపగు ఘనకృష్ణభక్తి । ముట్టిన పాపవిమోచనము ।
యిట్టె శ్రీవేంకటేశ్వరకృప యిది । పట్టినవారికి బలుపగుకొమ్మ ॥